# ప్రెస్ రిలీజ్

**1st December 2025**

## ఆంధ్రప్రదేశ్‌లో ఈ–కేవైసీ డ్రైవ్ సమయంలో భారీ స్థాయిలో కార్మికుల తగ్గుదల : లిబ్‌టెక్ ఇండియా నివేదిక

ఆంధ్రప్రదేశ్‌లో ఒక నెలపాటు జరిగిన ఆధార్ ఆధారిత ఈ–కేవైసీ డ్రైవ్ సమయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం(చట్టం) కార్మికుల సంఖ్యలో భారీ పతనం చోటుచేసుకుందని లిబ్‌టెక్ ఇండియా విడుదల చేసిన తాజా నివేదిక చెబుతోంది.
"ఆంధ్రప్రదేశ్‌లో ఆధార్ ఈ–కేవైసీ డ్రైవ్ సమయంలో కార్మికుల తొలగింపులు*: ఆధారాలు మరియు ప్రమాదాలు*" అనే శీర్షికతో ఈ నివేదిక విడుదలైంది.

### 6 వారాలలో తీవ్రమైన పతనం

**8** అక్టోబర్ నుండి **19** నవంబర్ **2025** మధ్య రాష్ట్రంలో నమోదైన కార్మికుల సంఖ్య
**124.7** లక్షల నుంచి **110.5** లక్షలకు పడిపోయింది — మొత్తం **14.2** లక్షల **(11.4%)** తగ్గుదల.
అదే సమయంలో యాక్టివ్ కార్మికులు **6.2** లక్షల **(6.4%)** తగ్గారు.

అత్యధిక పతనం గల జిల్లాలు: అన్నమయ్య **(27%)**, కాకినాడ **(25%)**, తిరుపతి **(20%)**, ఈస్ట్ గోదావరి **(19%)**, వెస్ట్ గోదావరి **(18%)**.

ఈ తగ్గుదల ఈ–కేవైసీ తప్పనిసరి చేసిన అదే కాలంలో జరిగింది.

### ఈ–కేవైసీ పూర్తి శాతం ఎక్కువ, తొలగింపులు కూడా ఎక్కువ

రాష్ట్రంలో ఈ–కేవైసీ పూర్తి శాతం

- మొత్తం కార్మికుల ప్రాతిపదికన **79%**,
- యాక్టివ్ కార్మికుల ప్రాతిపదికన **86%**.

అయితే కార్మికుల సంఖ్య మాత్రం భారీగా తగ్గింది.
ఇది నిజమైన ధృవీకరణకా కాదు, పూర్తి శాతం పెంచాలనే ఒత్తిడికా అన్న ప్రశ్నను లేవనెత్తుతుంది.

### తొలగింపులు ఎలా జరిగాయి?

గ్రౌండ్ స్థాయి సిబ్బందిపై ఒక నెలపాటు తీవ్రమైన ఒత్తిడి ఉండింది.
దీనికి తోడు:

- కార్మికుల వలసలు
- నెట్‌వర్క్ సమస్యలు

- బయోమెట్రిక్ వైఫల్యాలు

- ఆధార్ ఫోటో–మ్యాచ్ సమస్యలు

- NMMS యాప్ లోపాలు

ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు ఈ–కేవైసీ పూర్తి చేయలేని పక్షంలో **MIS**లో నేరుగా 'డిలీట్' చేయడం వేగవంతమైన మార్గమైంది అని నివేదిక సూచిస్తుంది.

## కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించలేదు

2025 జనవరి 24న విడుదలైన కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం:

- డిలీట్ చేసే కార్మికుల ప్రాథమిక జాబితాలను ప్రదర్శించడం

- పంచాయతీ స్థాయిలో ప్రజల ఫీడ్బ్యాక్
- గ్రామసభ ధ్రువీకరణ

- కార్మికులకు సమాచార నోటీసులు

- అభ్యంతరాలను స్వీకరించడం

అన్నీ తప్పనిసరి.
కానీ ఎక్కడా ఈ ప్రక్రియలు అమలులోకి రాలేదని నివేదిక చెబుతోంది.

గ్రామపంచాయతీలు — తొలగింపులపై పరిశీలన చేయాల్సిన సంస్థలు — ఈ ప్రక్రియలో పూర్తిగా పక్కనపెట్టేరు.

## పాత సమస్య మళ్లీ పునరావృతం

ఇది 2022–23 లో జరిగిన **ABPS** మార్పు సమయంలో జరిగిన భారీ తొలగింపులను గుర్తు చేస్తోంది.
తప్పిదాలు పునరావృతం కావడం వల్ల, ఇది వ్యవస్థ–స్థాయి సమస్య అని నివేదిక పేర్కొంటోంది.

# సిఫార్సులు

1. ఈ–కేవైసీ మరియు **NMMS** తప్పనిసరి నిబంధనలను ఉపసంహరించాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలి.

2. పంచాయతీల వద్ద తొలగించబడిన కార్మికుల జాబితాలను ప్రదర్శించి, తప్పుగా తొలగించబడిన వారిని తిరిగి చేర్చే ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి.

3. కార్మికులు, సివిల్ సొసైటీ, నరేగా నిపుణుల భాగస్వామ్యం తో **2014** ముందు అమలులో ఉన్న సంప్రదింపుల వేదికను పునరుద్ధరించాలి (Andhra Pradesh NGO Alliance).

మరింత సమాచారం కోసం**:** contact@libtech.in
వెబ్‌సైట్**:** http://libtech.in
ఫోన్-92465 22344